www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
09 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



## ఎల్బీ నగర్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

3



ఎక్సైజ్‌తనిఖీల్లో భారీగా

## మద్యం పట్టివేత

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు బుధవారం తాడిపర్తి గ్రామంలో ఓ బెల్ట్ షాప్ పై దాడిచేసి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.

2



గాంధీభవన్ లో అడుగుపెట్టిన

## నీలం మధు

పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో తొలిసారి అడుగుపెట్టారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీభవన్ కు వెళ్లారు.

2



## రేవంతన్న..
## హ్యాపీ బర్త్ డే

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన నీలం మధు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు.

3



# బిఆర్ఎస్ పార్టీ
# హ్యాట్రిక్ విజయం ఖాయం

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరెకపూడి గాంధీ నామినేషన్

- భారీ ఎత్తున ర్యాలీ,పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుస్తా... గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా ఆరేకపూడి గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు.ఉదయం వివేకానంద నగర్ లోని తన నివాసం నుండి భారీ డప్పు చప్పుళ్ళు,బ్యాండ్ మేళ హోరుతో పెద్ద ఎత్తున బైక్,కారు ర్యాలీగా బయలుదేరి దారిలోని హైదర్ నగర్ లోని విజయదుర్గ మైసమ్మ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. అటు నుండి ర్యాలీగా వచ్చి శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని తుల్జాభవానీ టెంపుల్ వద్దకు చేరుకుని ఆనవాయితీగా అక్కడ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.అక్కడి నుండి జోనల్ కార్యాలయానికి చేరుకుని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవీ,చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బీఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని,ప్రజా ఆశీర్వాదం,వారి దీవెనలతో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు.గడిచిన 9ఏళ్ల కాలంలో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రతీ కాలనీలో మౌలిక వసతులు కల్పించామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాబోతుందని ఆరేకపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు.



**ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆరేకపూడి శ్యామలదేవీ నామినేషన్..**
శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆరేకపూడి గాంధీ భార్య శ్యామలదేవీ తన నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.



## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా
# గాలి అనిల్ నామినేషన్

- నర్సాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- నర్సాపూర్ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించండి
- కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్

4



# వారంటీ లేని గ్యారంటీలను నమ్మొద్దు

- కాంగ్రెస్ అభ్యర్థికి ఎల్బీనగర్ కాలనీలు తెలుసా?
- ఎంపీ రేవంత్ చుట్టపు చూపుగానైనా వచ్చిండా?
- నియోజకవర్గానికి బీజేపీ అభ్యర్థి ఏం చేసిండు?
- తెలంగాణకు కేసీఆరే గ్యారంటీ, వారంటీ..
- బీఆర్ఎస్ గెలిస్తేనే దేశ భవిష్యత్‌కు భరోసా
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దే విరెడ్డి సుధీర్‌రెడ్డి

2





# వారంటీ లేని గ్యారంటీలను నమ్మొద్దు

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఓట్లు వచ్చినయంటే చాలు.. ఏదో ఒక నియోజకవర్గంపై పడే గ్యారంటీ లేని రాజకీయ బిచ్చగాళ్ల మాయమాటల్లో ప్రజలు పడొద్దని, కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ ఎప్పుడు ఏ నియోజకవర్గంలో ఉంటాడో ఆయనకే గ్యారంటీ లేదని, పగటి వేషగాడిలా వస్తున్నాడని ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు రాష్ట్ర తెచ్చిన సీఎం కేసీఆరే.. వారంటీ, గ్యారంటీ అని స్పష్టం చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చంపాపేట, బీఎన్‌రెడ్డినగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంపాపేట్‌లో శుభోదయ కాలనీలో ఆయా పార్టీలకు చెందిన 200 మంది నేతలు, కార్యకర్తలు సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని స్పష్టం చేశారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ప్రభుత్వం వస్తుందని, సంక్షేమ పథకాలు మరోసారి అందుకుందామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని సుధీర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్‌చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ లీడర్లు సుంకోజు కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, నాయకులు చీర తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఎన్‌రెడ్డి నగర్‌లో..**

బీఎన్‌రెడ్డి డివిజన్‌బీఆర్ఎస్‌ప్రెసిడెంట్ కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన యువత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సహకారంతో సరూర్ నగర్ స్టేడియం స్థలంలో 108 టెక్నికల్, నాన్‌టెక్నికల్ కంపెనీలతో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. వందలాది మంది యువతకు జాబ్స్ ఇప్పించామన్నారు. యువత ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు వెంకటేశ్ గౌడ్,అనిల్ చౌదరి, కొసనం వెంకట్ రెడ్డి, సామ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీలు, ఏం చేసిండ్రని ఓటెయ్యాలి..**

బీఆర్ఎస్‌అభ్యర్థి సుధీర్ రెడ్డి కి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ లోని ఎంఈ రెడ్డి గార్డెన్స్ లో 'సబ్బండ వర్గాల సంఘీభావ సభ' కార్యక్రమం నిర్వహించారు. హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజం అంతా సీఎం కేసీఆర్ వైపే ఉందన్నారు. బీఆర్ఎస్‌గెలిస్తేనే దేశానికి భవిష్యత్‌ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు దేశాన్ని పీడించే భూతాలుగా మారాయని, కేసీఆర్‌నాయకత్వమే దేశానికి భరోసా అన్నారు. కేసీఆర్‌దేశానికి కాబోయే ప్రధాని అని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ ప్రెసిడెంట్, ఎంపీ రేవంత్ రెడ్డికి, మధుయాష్కీ కి , బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి నియోజకవర్గంలో ఎన్ని కాలనీలున్నాయో.. తెలుసా అని సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యువకులు శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రభు, శ్రీనివాస్ రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# ఎల్బీ నగర్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి**

**హయత్‌నగర్, విశాల భారతి:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డితో కలసి డివిజన్ లోని రంగనాయకుల గుట్ట, బీజేఆర్‌కాలనీ , అంబేద్కర్ నగర్ బంజారా కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లుగా బీఆర్ఎస్‌ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒక వైట్‌రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని, కనీసం అర్హులైన వారికీ పింఛన్లు సరిగా ఇవ్వడం లేదు అని, కేవలం పేద ప్రజలను మభ్య పెట్టి కాలం గడుపుతోంది.. తప్పా.. నిరుపేద కుటుంబాలకు చేసిందేమీ లేదని వారు అన్నారు. పదవి ఉన్న లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సామ రంగా రెడ్డి , జీహెచ్‌ఎంసీ ఎన్నికలో తనకు ఎలా అయితే భారీ మెజారిటీ ఇచ్చారో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి వారికి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు, స్థానికంగా ఒకే పార్టీ కీ చెందిన ఎమ్మెల్యే కార్పొరేటర్ ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప , కార్యదర్శులు సంఘీ అశోక్ , గోవిందా చారి , మరియు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్‌తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత

- నిందితుడిపై కేసు నమోదు
- హయత్‌నగర్ఎక్సైజ్‌సీఐ లక్ష్మణ్‌గౌడ్



**హయత్ నగర్, విశాల భారతి:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు బుధవారం తాడిపర్తి గ్రామంలో ఓ బెల్ట్‌షాప్‌పై దాడిచేసి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆటో నగర్, తుర్కయంజాల్, కోహెడ రింగ్ రోడ్డు, బ్రాహ్మణపల్లి శివారు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఎక్సైజ్ ఆఫీసర్లు భారీగా మద్యం పట్టుకున్నారు. హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి. లక్ష్మణ్‌గౌడ్ వివరాల ప్రకారం.. హయత్‌నగర్ శివారు ప్రాంతాల్లో అక్రమ మద్యం రవాణా చేస్తున్నారని ఎక్సైజ్ ఆఫీసర్లకు సమాచారం రావడంతో వెంటనే వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన 68.8 లీటర్ల మద్యం సీజ్ చేసి, తరలిస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. మద్యం విలువ సుమారుగా రూ. 77, 900 ఉంటుందని చెప్పారు. జనరల్ ఎలక్షన్స్ నేపథ్యంలో ఎక్సైజ్ ఆఫీసర్లు ఔటర్ రింగురోడ్డు చుట్టూ పహారా కాస్తూ ముమ్మరంగా గస్తీ చేస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను వారి వద్ద నున్న బరువైన సంచులను గమనించి వెంటనే ఎక్సైజ్ ఆఫీసర్లకు సమాచారం చెరవేయాలని సీఐ కోరారు. ఈ దాడులలో హయత్ నగర్ ఎక్సైజ్ ఎస్సై జి. హనుమంతు, సిబ్బంది రమేష్ , వీరోజీ , నాగరాజ్, సత్యనారాయణ, శేఖర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో అడుగుపెట్టిన నీలం మధు





- ఎఐసిసి నేతలతో భేటీ
- టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



**పటాన్ చెరువిశాలభారతి:**పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ లో తొలిసారి అడుగుపెట్టారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీభవన్ కు వెళ్లారు. నీలం మధు ముదిరాజ్ ఏఐసిసి కార్యదర్శి బోసు రాజు, ఏఐసీసీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనకు పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ఏఐసీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎఐసిసి పెద్దల సమక్షంలో నీలం మధు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సైనికులంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని తెలిపారు. పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించుకుంటామన్నారు. అధినాయకత్వం ఆదేశాలను శిరసావహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి పటాన్ చెరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పెద్దకంజర్ల మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ ఉపాధ్యక్షుడు శేఖర్, అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, సీనియర్ నాయకులు అన్వర్ పటేల్, అబ్దుల్ ఖదీర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ లో, నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ సభలో, బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసే, కొలను హనుమంత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు, ఎం శ్రీనివాస్, జె. ప్రవీణ్,సందీప్,దినకర్, జ్ఞానేశ్వర్, హేమలత, తదితరులు. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంతన్న..హ్యాపీ బర్త్ డే

- **రేవంత్ రెడ్డికి నీలం మధు శుభాకాంక్షలు**



**పటాన్ చెరువిశాలభారతి:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన నీలం మధు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి నాలుగు టికెట్లు కేటాయించిన కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు రుణపడి ఉంటారన్నారని తెలిపారు. పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పని చేసి పటాన్ చెరులో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాకు పటాన్ చెరు సీటును గెలిచి గిఫ్టుగా ఇస్తామని నీలం మధు తెలిపారు.





# ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్‌కు షాక్

- **'హస్తం' పార్టీకి గులాబీ క్యాడర్‌క్యూ**
- **నియోజకవర్గంలో కాంగ్రెస్‌హవా..**
- **చతికిలపడుతున్న కారు పార్టీ**

**ఇబ్రహీం పట్నం, విశాల భారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గులాబీ పార్టీ లీడర్లు కాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్ పేట మున్సిపల్‌చైర్మన్‌చెవుల స్వప్న చిరంజీవితో పాటు ఆయన అనుచరులు మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. తెలంగాణ ఉద్యమ కారుడు, ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ బర్ల జగదీశ్వర్ తో పాటు మాజీ సర్పంచ్‌లు , మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు 'హస్తం' గూటికి చేరారు. మల్ రెడ్డి వారికి 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భువనగిరి పార్లమెంట్ టీడీపీ యూత్‌ప్రెసిడెంట్ జక్క కరుణాకర్ రెడ్డి, ఆయన అనుచరులు కూడా కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని కళానగర్ వార్డులో పార్టీ ఆఫీస్‌ప్రారంభించారు. అనంతరం బీజేపీ నేత గంట లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ముత్తడి సుధాకర్ రెడ్డి, లయన్‌సంతోష్ గౌడ్, మహిళా నాయకురాలు రమాదేవి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడుసు శంకరయ్య యాదవ్ అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాచారం మండలంలో.. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల మున్సిపల్‌కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ను రంగారెడ్డి ప్రారంభించారు. పార్టీ ఆఫీస్‌లో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన పోల్కంపల్లి, ముకునూరు, మంచాల మండలానికి చెందిన బండలేమురు, ఆరుట్ల, చీదేడు, ఆంబోత్ తండా, కాగజ్ ఘట్, దాద్ పల్లి, యాచారం మండలానికి చెందిన తాటిపర్తి, గున్‌గల్ తదితర గ్రామాల నుంచి వందలాది మంది బీఆర్ఎస్‌కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నలబై ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం అభివృద్ధి చేసింది

- **కాంగ్రెస్ బిజెపి పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శనస్త్రాలు**
- **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలి**

**హైదరాబాద్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నించారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 40 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో, ప్రజలకు తెలుసని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థి, బుటా గోపాల్‌తో కలిసి మంత్రి ప్రచారంలో పాల్గొన్నారు, స్థానిక కాలనీలు బస్తీల్లో ప్రజలను చైతన్య పరిశి ప్రభుత్వం చేపట్టిన మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలను వివరించారు. మరోవైపు కేంద్ర మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు.రాష్ట్రానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు? తన సొంత నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఉందని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో రెండు సీట్లు గెలిచిన బిజెపి పార్టీ ఎన్నికల్లో గెలిచి బీసీ అభ్యర్థిని సీఎంగా చేస్తానని చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు.ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.








నామినేషన్ వేస్తున్నా లాస్య నందిత బిఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి



నామినేషన్ వేస్తున్నా మర్రి శశిధర్ రెడ్డి బీజేపీ.సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి



నామినేషన్ వేస్తున్నా ఆడం సంతోష్ కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి

# నామినేషన్స్ పర్వం

**- ముహూర్థం,శుభగాడియాలు చూస్తున్న అభ్యర్థులు**

**కంటోన్మెంట్ ,విశాలభారతి:** సార్వత్రిక ఎన్నికల్లో తొలి ఘట్టం మొదలైంది. నామినేషన్ దాఖలు చేయడంలో అభ్యర్థులు ఆచితూచి అడుగులు వేశారు. కొందరు ముందస్తుగా నామినేషన్లు దాఖలు చేస్తుంటే, మరికొందరు అన్ని సరిచూసుకొని గురువారామ్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.మరోవైపు బుధవారం రోజున నామినేషన్ల సంఖ్య పెరిగినట్లు రాష్ట్ర ఎన్నికల సంగం అధికారులు స్పష్టం చేశారు. ఒక్కొక్క అభ్యర్థి ఒకటి పైచిలుకు నామినేషన్లను సమర్పించగా, చివరి రోజున బీఫాంలో సమర్పిస్తామని తెలిపారు. ఎన్నికల పోటీ లో అభ్యర్థి తరుపు ఇతరులు నామినేషన్ వేయడం కొసమేరుపు. ఎన్నికల ప్రచార సమయం తక్కువ ఉనందున ప్రచారంలో దూసుకుపోయేందుకు మొగ్గు చూపుతున్నారు. కంటోన్మెంట్, సికింద్రాబాద్, కూకట్పల్లి,శేర్లింగంపల్లి పలు కేంద్రాల్లో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాగా నేడు ముహూర్తం బాగుందని పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్ వీసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పార్టీ వివరాలు.

# మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థినిగా నామినేషన్ వేసిన చామకూర మల్లారెడ్డి



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ ప్రజలకు మరోసారి తన సేవలను అందించాలని లక్ష్యంతో నామినేషన్ దాఖలు చేసినట్లు మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థినిగా నామినేషన్ వేసిన చామకూర మల్లారెడ్డి తెలిపారు. బుధవారం కీసర ఆర్డీవోకు నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ జడ్పిటిసి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేడ్చల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొని మంత్రి చామకూర మల్లారెడ్డిని బలపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఘట్కేసర్ బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్లో ద్విముఖ పోటినా? త్రిముఖ పోటీనా?







- మళ్ళీ తెరమీదికి కుల ఓట్ల అంశం
- అధికారం కోసం వర్గం ఏకం అవుతారా
- పేరుకే రిజర్వేషన్, న్యాయం జరిగేనా?
- దళితుల నిరంకుశత్వంకు 70 ఏళ్ళు

**కంటోన్మెంట్,విశాలభారతి:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ త్రిముక పోటీలో బిజెపి ఎక్కడ? లేదా ద్విముక పోటీతోనే సరి పెట్టుకుంటారా? అన్నది తేలాలి. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు 1957 నుంచి 1965 వరకు జనరల్ స్థానంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 1967లో ఎస్సీ రిజర్వుడ్ గా రూపాంతరం చెందిన విషయం తెలిసిందే. అప్పటినుండి ఇప్పటివరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కుల ప్రాతిపదికన అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటే, కేవలం మూడు సార్లు మాత్రమే మాదిగ సామాజికవర్గం వారు కంటోన్మెంట్ నుండి ప్రాతినిధ్యం వహించారు,అదే గాక 45 ఏళ్లు 9సార్లు ఎస్సీ మాల వర్గానికి చెందినవారు ప్రాతినిధ్యం వహించినట్లు రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2008 కుల జనగణన ప్రాదిపదికన కంటోన్మెంట్ నియోజకవర్గం జనరల్ గా రూపాంతరం చెందే సమయంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరికొంత ప్రాంతాన్ని కలిపి సికింద్రాబాద్ కంటోన్మెంట్ (71) ఎస్సీ రిజర్వుడ్ కొనసాగించారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి శంకర్రావు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు.దాని తర్వాత

2014లో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత వచ్చిన మొట్టమొదటి ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ నుంచి టిడిపి అభ్యర్థిగా దివంగత నేత సాయన్న పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరువాత రాజకీయ సమీకరణలో భాగంగా ఆయన టిడిపిని వీడి టిఆర్ఎస్ లో చేరి 2018 ఎన్నికల్లో కూడా సాయన్న విజయం సాధించారు.

1967 నుంచి 2018 వరకు ఒకే మహిళా అభ్యర్థి మంకమ్మ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. తాజాగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ కాంగ్రెస్ మహిళా అభ్యర్థులను బరిలోకి దించగా,బిజెపి నుంచి ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కంటోన్మెంట్లో ద్విముఖ పోటీన, త్రిముఖ పోటీన అన్నది ప్రశ్నార్థకంగా మారింది?

బిజెపి అభ్యర్థి మహిళ అయితే త్రిముఖ పోటీ ఉండడం ఖాయమని తెలుస్తుంది. కాగా ప్రస్తుతం బరిలో ఉన్న ఇరువురు తమ తండ్రులను కోల్పోయి ఎన్నికల బరిలో నిలవడం ప్రత్యేకం, ఇరువురికి కూడా సానుభూతి పని చేస్తుందా? సానుభూతితో పాటు పార్టీ అండగా నిలిస్తే విజయం దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 1967 నుంచి 2018 వరకు మహిళ రాజకీయాలు చేసే తాజాగా మరొకసారి కంటోన్మెంట్ నియోజకవర్గంలో మహిళలు మరొకసారి తెర మీదకి రావడంతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బిజెపి అభ్యర్థి మహిళా అయితే ఈ రాజకీయ పోటీ తారాస్థాయిలో ఉండే అవకాశం ఉంది.

**నియోజకవర్గంలో అభ్యర్థులు సానుభూతి పనిచేసేనా?**

కంటోన్మెంట్ బరిలో నిలిచిన మహిళా మణులు సానుభూతితో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒకరికి స్థానిక దివంగత ఎమ్మెల్యే సాయన్న, మరొకరు ఉద్యమ నాయకుడు దివంగత గద్దర్ ఇరువురిలో ఎవరి సానుభూతి ఎక్కువ పని చేస్తుందో ఎన్నికలు తేల్చున్నాయి. పార్టీల ప్రభావం కంటే ఈ సానుభూతే వీళ్లకు కలిసి వస్తుందని అభ్యర్థులు భారీ అంచనాలు పెట్టుకున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు కలిసొచ్చే అంశమని అభ్యర్థి లాస్య నందిత ఆశాభావం వ్యక్తం చేశారు.తన తండ్రి ఉద్యమ సమయంలో విప్లవ పాటలతో తెలంగాణ ప్రజలని చైతన్య వంతులను చేసిన గొప్ప ప్రజాయుద్ధనౌక విఠల్ గుమ్మడి గద్దర్న అభిమానులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉన్నారని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు తన గెలుపుకు శ్రీ రామ రక్ష అని అభ్యర్థి వెన్నెల అభిప్రాయలో ఉన్నారు. సాయన్న స్థానిక ప్రజలకు సుపరిచితం, ఆయన రాజకీయ వివాదాల్లోను, ఇతరులపై వ్యక్తి గత ఆరోపణలు చేసిన దాఖలాలు లేవు. సాయన్న కూతురుగా లాస్య నందిత అరంగ్రేటం చేయడంతో కలిసి వస్తుందని స్థానిక నేతలు భావిస్తున్నారు. ఇటు గద్దర్ కూతురు కూడా ఆయన అంటే తెలియని వారు లేరని, గద్దర్ ఆటపాటతో ప్రజలను చైతన్య ప్రరిచాన్న ప్రభావంతో ప్రజలు తనకు పట్టం కడతారని చెప్పి స్థానిక కాంగ్రెస్ నాయకులు బోలెడు ఆశలు పెట్టుకున్నారు.

నియోజకవర్గంలో మాదిగలు వర్సెస్ మాలలు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2 రెండు లక్షల నలఫ్ఫై వేలు పై చిలుకు కాగా మాలలు 40,000 వేలు పైచిలుకు, మాదిగలు 60 వేల పై చిలుక ఉంటారు. ఇతరుల సంఖ్య చెప్పనవసరం లేదు. నియోజకవర్గం ఏర్పడిన తొలినాళ్లలో మాదిగలు అధికారం చేపట్టి నియోజకవర్గానికి సేవ చేశారు, 2018 తర్వాత తీరు మారింది మాల సామాజిక వర్గం ఎమ్మెల్యేగా గెలిచి అధికారాన్ని చేయికించుకున్నారు. నియోజకవర్గంలో మరొకసారి మాదిగ సామాజిక వర్గం అధికారం చేపట్టాలని ఊవిళ్ళూరుతోంది. అయితే తాజాగా కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకు ఈ అంశం కలిసొస్తుందని స్థానికులు చెబుతున్నారు. గత ఐదు పర్యాయాలు మాల సామాజిక వర్గానికి చెందిన సాయన్న సేవలందించిన విషయం అందరికీ తెలిసిందే కానీ ఈ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఏకమై ముందుకు సాగుతున్నారని విశ్వసనీయ సమాచారం.

మరోవైపు బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంకర్రావు కూతురు సుస్మితకు టికెట్ లభిస్తే, మాల సామాజిక వర్గం చెందిందే కాబట్టి ఇటు లాస్య, సుస్మిత, వెన్నెల మాలల ఓట్లు చీల్చే అవకాశం కనిపిస్తుంది.అప్పుడు మాదిగ సామాజిక ఓటర్లు ఎటు వైపు అన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకవేళ సానుభూతి అంటే ఇద్దరు తండ్రిలను కోల్పోయారు.కీలకంగా మారిన మాదిగ ఓటు బ్యాంకు ఎటు వైపు ప్రయాణం చేస్తుందో వేచి చూడాల్సిందే. స్థానిక ఓటర్లు నాడీ మారుతే మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కూడా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఈసారి మాదిగ సామాజిక వర్గంకు చెందిన వారు ఎమ్మెల్యేగా ఎంపిక అయ్యేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. సానుభూతా?పార్టీ ప్రభావమా? అభ్యర్థి ఎఫెక్టా?

ఇంతకీ కంటోన్మెంట్ నియోజక వర్గంలో సానుభూతి పనిచేస్తుందా? పార్టీల ప్రభావం చూపుతాయా?లేక అభ్యర్థిని చూసి ఓట్లు వేసి గెలిపిస్తారా అన్నది మాత్రం ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే వరకు ఎదురు చూడాల్సిందే.అప్పటి వరకు ఎం జరుగుతుందో కాలమే సమాధానం చెప్పనుంది.





# మాటలు మనిషిని కాదు చేతల్లో చూపిస్తా

- అవినీతి ప్రభుత్వానికి చెక్ పెడదాం.
- డాక్టర్ కోట నీలిమ
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిద్దాం

**సికింద్రాబాద్,విశాలభారతి:** అంతర్జాతీయ స్థాయిలో జర్నలిస్టుగా రాణించి, రాజకీయాల్లో తన అనుభవాన్ని పరీక్షించుకునేందుకు, కాంగ్రెస్ పార్టీ నుండి భరిలో నిలిచిన అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ. నియోజకవర్గం లో ఇప్పటికే పాదయాత్ర చేపట్టి ప్రజలకు దగ్గరయ్యారు.రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్న ఆమె ప్రతీ క్షణం ప్రజల మధ్యనే ఉంటుంది. వానోచ్చిన వరదొచ్చిన ఆగేది లేదని గెలుపు కోసం పరుగులేడుతోంది.జోరున వర్షమైనా కూడా తగ్గని కార్యకర్తల్లో జోష్ నింపుతూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది ఎన్నికల్లో భాగంగా అమీర్ పేట్ డివిజన్ లోని కుమ్మర్ బస్తీ లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ నాయకులు నీలిమకి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. నీలిమ మాట్లాడుతూనేను మాటల మనిషిని కాదు చేతల మనిషిని అందరిలా మాటలు చెప్పి మోసగించడం చేతకాదని తనని నమ్మి ఓటు వేస్తే వేసిన ప్రతీ ఓటుకు జవాబు దారి వహిస్తానని. రాష్ట్రమంతటా మరీ ముఖ్యంగాగా సనత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ పవనాలు బలంగా వీస్తున్నాయని ఈ కాంగ్రెస్ అనే ప్రజా తుఫానులో బిఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు గల్లంతు కానున్నాయని ఆమె ధీమా వ్యక్తంచేశారు. బీజేపీ కీ ఓటు వేసిన బీఆర్ఎస్ కు ఓటు వేసిన ఒకటేనని ఈసారి ఆలోచించి ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని అమె ప్రజలకూ దిశా నిర్దేశం చేశారు.

**నీలిమ కోసం శ్రీకాంత్ పాట, విడుదల**

ఈ సందర్భంగా నీలిమమీద అభిమానంతో కాంగ్రెస్ అభిమాని శ్రీకాంత్ యాదవ్ పాడిన ఒక ఉత్సాహ వంతమైన గీతాన్ని నీలిమ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. జోరు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు నీలిమ అడుగులో అడుగు వేసారు కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రూబీ మనోహర్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ సనత్ నగర్ లో గెలుపు తనదేనని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు.సనత్ నగర్ డివిజన్లోని అశోక కాలనీలోని సవిత ఇమ్రాన్ హమీద్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందడం లేదని అనేక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎంతమందికి రెండు పడకల ఇల్లు ఇచ్చారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకుల గుండాయిజం బెదిరింపులు తారాస్థాయికి చేరిందని అన్నారు.



# మోడీని కలిసిన కొన్నే సంపత్ రజక



**సికింద్రాబాద్, విశాలభారతి:** బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ కి బీజేపీ పార్టీ లో అరుదైన గౌరవం దేశ ప్రధాని మోడీతో కలిసి మాట్లాడే అవకాశం కల్పించారు. 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సి కేటగిరీ లో ఉన్నారు మిగతా రాష్టలలో బీసీ,ఓసి లలో ఉన్నారు. కనుక మిగతా రాష్టలలోని రజక దోభి సమాజాన్ని ఎస్సి జాబితాలో చేర్చాలని అయిన ప్రధానిని కోరారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులు రాజకీయంగా వెనుక బాటుకు అనిచివేతకు గురి అవుతున్నారు కనుక మా జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు రాష్టంతో పాటు దేశ రాజకీయాలలో రజకులకు నామినేటెడ్ పదవుల ఇచ్చి రాజకీయంగా ప్రోత్సాహంచాలని,ప్రధాన మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.





# కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా గాలి అనిల్ నామినేషన్

- **నర్సాపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు**
- **కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
- **నర్సాపూర్ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించండి**
- **కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్**

**పటాన్ చెరు(నర్సాపూర్)విశాలభారతి :** టిపిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ నర్సాపూర్ నియోజక వర్గంలో నుంచి రెబెల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున నర్సాపూర్ ఆర్డీఓ ఆఫీసులో గాలి అనిల్ ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 25,000 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మీ బిడ్డనై వస్తున్న ఆశీర్వదించండి అని ప్రజలను కోరారు. నేను వేసే ప్రతి అడుగు నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే అని చెప్పారు..నేను చేసే ప్రతి పని నర్సాపూర్ ప్రజల బాగు కోసమే అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ , టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షులు సుజాత, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహెశ్వర్ రెడ్డి, హత్నూర మండలం అధ్యక్షులు క్రిష్ణ ముధిరాజ్, రుస్తుంపెట్ ఎంపిటిసి అశోక్, చింతల్ చెరువు ఎంపిటిసి భాస్కర్, నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, హత్నూర మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, నర్సాపూర్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల నర్సింలు, మాజీ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గం యుత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ప్రధానికి కృతజ్ఞతలు..



**ముషీరాబాద్,విశాలభారతి:** బీసీలు రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్షతో రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశ జనాభాలో 50 కోట్లకు పైబడి ఉన్న చేతివృత్తుల వారికి చేయుత నివ్వాలని ఉద్దేశంతో పిఎం విశ్వకర్మ కౌశల్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి చేతివృత్తుల వారిని ఆదుకున్నారని కొనియాడారు. బీసీ మహా సభకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీని కుందారం గణేష్ చారి కలిసి రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మెమొరండం అందజేశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర క్యాబినెట్ లో మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలని, జన గణన చేపట్టాలని కోరారు. దేశం,రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల స్థితిగతులు వారి సమస్యల గురించి ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారని, బడుగు బలహీన వర్గాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రధానమంత్రి కోరినట్లు తెలిపారు. ప్రధానమంత్రి కూడా బీసీల పట్ల సానుకూలంగా స్పందించారని, ఆయన ప్రధానిగా ఉండడం బీసీల అదృష్టమన్నారు.





# పదేళ్ల కేసిఆర్ పాలనలో వందేళ్ళ ప్రగతి

- **గడపగడపకు అభివృద్ధి వివరించండి**
- **కుక్కలు చింపిన విస్తరాకుల కాంగ్రెస్ పార్టీ**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ప్రజల మనిషి మహిపాల్ రెడ్డి**
- **కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**
- **మహిపాల్ రెడ్డిని గెలుపిద్దాం.. అభివృద్ధిని కొనసాగిద్దాం**
- **శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి**



**పటాన్ చెరువిశాలభారతి :** పదేళ్ల కెసిఆర్ పాలనలో వందేళ్ల అభివృద్ధి సాధించామని పటన్ చెరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాబోయే 20 రోజులు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పదేళ్ల ప్రగతిని వివరించి కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని ఆయన కోరారు.

పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఓటు అడిగే నైతిక హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. రాదనుకున్న తెలంగాణను 14 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి సాధించుకున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సర కాలంలో 9000 కోట్ల రూపాయల నిధులతో పటాన్చెరును అభివృద్ధికి నిదర్శనం గా నిలిపామన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో గురువారం ఉదయం 11 గంటలకు రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో పూజలు నిర్వహించి నామినేషన్ వేయబోతున్నట్లు తెలిపారు.

మతం పేరుతో రాజకీయాలు చేసే బిజెపి నాయకులు వాళ్ళ రాజకీయ జీవితంలో ఏనాడైనా ఒక గుడికి సున్నం వేశారా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఏకగ్రీవ మద్దతు అందిస్తూ బిఆర్ఎస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. రాబోయే 20 రోజులు బిఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తే రాబోయే ఐదు సంవత్సరాలు మీ కష్టసుఖాలలో అండగా ఉంటానని తెలిపారు. లక్ష మెజారిటీ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అటు రాష్ట్రంలో ఇటు పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల పరిగెత్తుతున్నాయని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేయడంతో పాటు ప్రజలు అడగని వాటిని సైతం అమలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. ప్రతి గడపకు పార్టీ హామీలను వివరించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని గత 40 సంవత్సరాలుగా చూస్తున్ననని.. నిరంతరం ప్రజల కోసం కష్టించే మనస్తత్వం ఆయనది అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాను బిఆర్ఎస్ పార్టీలో చేరాలని తెలిపారు. మహిపాల్ రెడ్డి విజయం ఎప్పుడో ఖరారు అయిందని.. మెజార్టీయే మిగిలిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గం మొత్తం బిఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉందని అన్నారు. రాబోయే 20 రోజులు ప్రతి కార్యకర్తకు అత్యంత కీలకమని, ప్రతి ఓటరుకు వ్యక్తిగతంగా కలిసి కారు గుర్తుకు ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరించాలని కోరారు. అనంతరం బొల్లారం, పటాన్ చెరు డివిజన్ సంబంధించిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కేసిఆర్ నాయకత్వంలో వడ్డెరల అభివృద్ధి

- **బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందించండి**
- **శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు(రామచంద్రాపురం)విశాల భారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వడ్డెరల అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలు అన్నారు.

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన వడ్డెరల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఎన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు నిబద్ధతతో సహకారం అందించాలని కోరారు. అనంతరం అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన ఆక్సిలరీ కార్మికుల సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, శంకర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# గాంధీని భారీ మెజారిటీ గెలిపించుకుంటాం

**హైదర్ నగర్ డివిజన్**
**కార్పొరేటర్,బిఆర్ఎస్ శ్రేణులు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఆరేకాపుడి గాంధీని అత్యధిక మెజారిటీ తో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుక గా ఎమ్మెల్యే సీటును అందిస్తామని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో తెలిపారు. బుధవారం ఆ పార్టీ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేందుకు ఎల్లవేళలా ముందు ఉంటారని డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. నియోజకవర్గంలో గడిచిన 9 ఏళ్ల కాలంలో నియోజకవర్గాన్ని 9 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. దాదాపు గడిచిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పనులకు పూర్తి చేశారన్నారు.మరోసారి తనను అవకాశం కల్పించాలని కోరారు.కంటి ముందు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే కారు గుర్తుపై మీ ఓటు వేసి అభ్యర్థి గాంధీ ని భారీ మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోతుల రాజేందర్, దామోదర్ రెడ్డి,విమల, స్వప్న రెడ్డి,రేణుక,సత్తార్, మాధవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల డివిజన్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల 132 డివిజన్ ,శ్రీనివాస్ నగర్ కాలనిలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కాలనీ వాసులతో సమావేశమై, ప్రచారం చేపట్టారు. భారతీయ జనతా పార్టీ కి మద్దతు ఇచ్చి, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అవకాశం ఇచ్చామని, ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి తమ మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని కాలనీ ప్రజలు తెలిపారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సర్వేలన్నీ కుత్బుల్లాపూర్ లో బిజెపి గెలుస్తుందని చెప్తున్నాయని.. ఎన్నికలు అయ్యాక టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అందుబాటులో ఉండరని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని నేనేనని, ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల అభివృద్ధికి తోడ్పాటునందించాం

- **ఎమ్మెల్యే కేపీ. వివేకానంద**
- **ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందకి మద్దతు పలికిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు.**
- **60 మంది విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల బిసి బందు**

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లోని స్కైటన్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలతో విడదీయరాని బంధం ఉందని నేను నా రాజకీయ జీవితంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు అనునిత్యం రుణపడి ఉంటానన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీసీ బందు ద్వారా దాదాపు 60 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరిందని బీసీ బందు అనేది నిరంతర ప్రక్రియ కావున విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల ఆశీస్సులతో భారీ మెజార్టీతో మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందుకొని ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు ద్వారా రానున్న రోజుల్లో మరింత మందికి లబ్ధి చేకూర్చ వచ్చున్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే విద్యావంతుడు, వివేకవంతుడైన వివేకానంద కే తమ పూర్తి మద్దతు ఉంటుందని మనల్ని అర్థం చేసుకొని మన సమస్యలను తీరుస్తూ మనలో తిరిగే నాయకుడు కేపీ వివేకానందగారన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ నాయకులు కమలాకర్, కిషోర్ చారి, ఎం.వై. చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక అధ్యక్షులు బాల బ్రహ్మచారి, రాజు చారి, శ్రీనివాస్ చారి, వెంకటేష్ చారి, శ్యామల, మంజుల లతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ లో లోకల్ వర్సెస్ నాన్ లోకల్

- **ఆదం సంతోష్**
- **గ్రేటర్లో గెలిచే మొదటి సీటు సికింద్రాబాద్**
- **బీఆర్ఎస్ అంటే ప్రజలు సహిస్తలేరు**
- **బిజెపిలో అసంతృప్తి సెగలు**

**సికింద్రాబాద్,విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో లోకల్ నాల్నోకల మధ్యనే కోరుకుంటున్నాను కాంగ్రెస్ అభ్యర్థి ఆదివారం సంతోష్ స్పష్టం చేశారు. మన ఇంటి సమస్యలను మనమే పరిష్కారం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఓట్లకు సూచించారు. సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సందర్భంగా వివరించారు. గ్రేటర్ హైదరాబాదులో కాంగ్రెస్ గెలిచే మొదటి స్థానం సికింద్రాబాద్ నియోజకవర్గం అని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్లో కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. మరోవైపు బిజెపి బీఆర్ఎస్లను ఎండగట్టారు. స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ప్రచారంలో వెనకబడ్డారని ఈ సందర్భంగా తెలిపారు.ఆయన ఇచ్చిన హామీలను ప్రజలు నిలదీయడంతో వెనక్కి తగ్గారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బిజెపిలో అసంతృప్తి చెలరేగుతుందని ఈ రెండు అంశాలు తనకు కలిసి వస్తాయని ఆయన వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర నాయకులు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,మాజీ సీఎం చౌహన్, మాజీ కేంద్రమంత్రి సల్మాన్ ఖుషి, పాల్గొంటారని స్పష్టం చేశారు. ఇప్పటికే సికింద్రాబాద్ నియోజకవర్గం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సర్వే చేయించారని, స్థానికంగా తాను సర్వే చేయించుకోవడంతో కాంగ్రెస్ పార్టీ విజయాలకే ప్రజలు మొగ్గు చూపినట్లు తేలిందని వివరించారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ ఎస్ సి ఐ రాష్ట్ర కార్యదర్శి తేజవత్ వెంకట్ నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, గగులోతు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అందరి మీద మీద మాట్లాడినట్లు మంత్రి కేటీఆర్ వారి కార్యకర్తలు ప్రచారం చేస్తున్న మాటలను ఉస్మానియా విద్యార్థుల్లోకం తోపాటు యావత్



తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సమాజం నమ్మే స్థితిలో లేరన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు భారత్ జోడోయాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఉస్మానియా పర్యటన అడ్డుకుంటామన్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగం విద్యార్థులను అని స్పష్టం చేశారు. ఈ తొమ్మిది సంవత్సరాల నియంతృత్వ కుటుంబ పాలనపై అలుపెరుగని పోరాటం చేస్తున్న నాయకుడిపై ఆరోపణలు చేస్తే మేము నమ్మే స్థితిలో విద్యార్థులు ప్రజలు లేరని చేతనైతే తొమ్మిదేళ్ల పరిపాలనలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సమాజానికి చేసిన మేలేంటో పేపర్ లీకేజీలు ఉద్యోగ నియామకాల మీద ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వేదిక చర్చ సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో క్రాంతి సుధాకర్ అశోక్ రాజా వినయ్ వివిధ డిపార్ట్మెంట్స్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు మంత్రి తలసాని నామినేషన్

- **భారీ ర్యాలీ,కుటుంబంతో కలిసి నామినేషన్ బీఫామ్ అందిస్తా**
- **తల్లి ఆశీర్వచనం కలిసిరానుండి**

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఎన్నికల భరిలో నిలిచిన నేతలందరూ శుభ ఘడియలను పరిగణలకి తీసుకొని,మంచి ముహూర్తంలో నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు.మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఇదే విధానంలో అవలంబిస్తున్నారు. శుభ ఘడియలు, తిధి, వారం, వర్జం చూసుకొని నామినేషన్ దాఖలు చేయనున్నారు.నేడు సనత్ నగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ వేసేందుకు సిద్ధం అయ్యారు.ఉదయం 9.00 గంటలకు వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం నుండి కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరి జబ్బార్ కాంప్లెక్స్( బైబిల్ హౌస్) చేరుకుని తల్లి ఆశీర్వచనం తీసుకున్న తర్వాత ఇంటి నుండి బయలుదేరి భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. సిటీ లైట్ హోటల్,బాటా ప్యాట్నీ,హరహర కళా భవన్ మీదుగా సికింద్రాబాద్ లోని GHMC నార్త్ జోన్ జోనల్ కమిషనర్ కార్యాలయంకు చేరుకొని రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ పత్రాలను అందజేస్తారు.





# అభివృద్ధి చేశాం, ఓట్ల అడుగుతున్నాం

- **అభివృద్ధి చేశాం, ఓట్ల అడుగుతున్నాం**
- **ఎంకేఆర్**
- **కూకట్పల్లిలో ఎమ్మెల్యే కృష్ణా రావు ఆత్మీయ సమ్మేళనం**
- **ట్రాఫిక్,తాగునీరుసమస్య తీర్చాం**

**కూకట్పల్లి,విశాలభారతి:** కూకుట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది డివిజన్లను అభివృద్ధి చేసిన విషయం అందరికి తెలిసిందే అంటున్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఎన్నికలనోటిఫికేషన్ విడుదల కాకముందే 45 రోజులపాటు అసెంబ్లీ సెగ్మెంట్ లో పాదయాత్ర చేసి మిగిలిన సమస్యలు యుద్ధప్రాతిపదికన అధికారులతో సమీక్ష నిర్వహించి అక్కడిక్కడే పరిష్కరించనాంటు గుర్తు చేశారు.గత పది రోజుల నుంచి నియోజకవర్గంలో 9డివిజన్లో సమావేశాలు ఏర్పాటు చేసి బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో అభివృద్ధి పై చర్చించారు. నిన్న అల్లాపూర్ డివిజన్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్యాండ్ మేళం మధ్యలో విచ్చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. అలాగే గతంలో ఓట్ల కోసం నేతలుఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రాస్థాయి నాయకులు ఇప్పటికే ఈ సమ్మేళనాల నిర్వహించి ఓట్లను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశారు. తాజాగా కూకట్పల్లి ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు కూడా అదే బాటలు నడుస్తున్నారు. అల్లాపూర్ లో పలువురు కమ్యూనిటీ వాళ్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అభివృద్ధి పై వివరించారు.ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ పదేళ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో రోడ్లను ప్రతి గల్లీలో అద్దంలా రోడ్లు వేసుకున్నట్లు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీరు,24 గంటలు విద్యుత్ సౌకర్యం ఇప్పించామని ఈసందర్భంగా స్పష్టం చేశారు.ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మించి సమస్యకు చెక్ పెట్టినట్లు వివరించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, బిజెపి ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు.. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాన్ని మరో పార్టీలో చేతుల్లో పెట్టి ఆగం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పదేళ్ల కాలంలో జరిగిన విప్లవాత్మక మార్పులు ప్రజలు గమనించాలని కోరారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**బోయిని పల్లి డివిజన్ లో ముద్దం ప్రచారం**
**ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్**

అస్మత్ పెట్ ఆంజనేయస్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, తర్వాత పాదయాత్ర నిర్వహించారు. అస్మత్ పెట్ హనుమాన్ టెంపుల్ నుండి గౌడ బస్తి మాల బస్తి అబ్రార్ నగర్ కాజా బై లైన్ పీకే కాలనీ ఇంటింటికి తిరిగి అభివృద్ధి పనులను వివరించారు. మాధవరం కృష్ణారావును మూడోసారి ముచ్చటగా గెలిపించాలని ఓటర్లను కోరినారు.. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు బిఆరెఎస్ సినియర్ ఉద్యమకారులు ఏనుగుల తిరుపతి, కంటోన్మెంట్ నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఏజాజ్ భాయ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్ జనరల్ సెక్రటరీ మేకలా హరినాథ్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి,నియోజకవర్గం కార్మిక విభాగం కార్యదర్శి కుర్మా పోచయ్య,అయిలీ,బోయిన్పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ, బిఆరెఎస్ సీనియర్ నాయకులు కనకరాజు , బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్ , మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్బీనగర్ కు సామ రంగారెడ్డి విజయం అవసరం

**జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పల నర్సింహ్మారెడ్డి**

**హయత్ నగర్, విశాల భారతి:** 'ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి విజయం అవసరం' అని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌కొప్పుల నర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రజల పక్షపాత సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మన్సూరాబాద్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం రేషన్ షాపుల వద్ద ఉన్న ప్రజలకు, గడపగడపకు, తిరుగుతూ కమలం పువ్వుకు ఓటు వేసి రంగారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కల్మషం లేకుండా పదవి ఉన్నా.. లేకపోయినా.. ప్రజా సేవకే అంకితమై అనేకమైన సేవలు అందించారన్నారు. ఎల్బీనగర్లో అప్పుడు టీడీపీ, నేడు బీజేపీ నుంచి నుంచి అన్ని డివిజన్లలో కార్పొరేటర్లను గెలిపించుకున్న ఘనత సామ రంగారెడ్డిదే అన్నారు. ప్రజలు సంపూర్ణమైన మద్దతు బీజేపీ ఇవ్వాలని ఒక్కసారి అవకాశం ఇస్తే నిర్దిష్టమైన ప్రణాళికలతో ఎల్బీనగర్ ను కార్పొరేటర్లను కలుపుకొని మరింత వేగంగా అభివృద్ధి చేయించి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం నామినేషన్

- **ప్రజలకు సేవ చేయడమే నా సంకల్పం.**
- **కాంగ్రెస్ పార్టీ గడ్డుకాల పరిస్థితుల్లో బలోపేతనికి ఎనలేని కృషి**
- **22 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడ్డ**
- **నియోజక వర్గంలో ప్రతిపక్ష నాయకుడిగా**
- **ప్రశ్నించే గొంతుక గా ప్రజా ఆదరణ ఉంది.**
- **పార్టీ శ్రేణుల సూచన మేరకే పోటీ**
- **కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిసున్నపు వసంతం వెల్లడి**




**విశాలభారతి, చేవెళ్ల:** చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నపు వసంతం వెంకటేశ్వర ఆలయం నుండి భారీగా ప్రజలతో పార్టీ కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఇన్నాళ్ళు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు శ్రేయోభిలాషుల కోరిక మేరకు పోటీకి నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. అధిష్టానం తనను ఇంకా గుర్తిస్తుందని ఎదురుచిసినట్లు చెప్పారు. 22 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే పార్టీ గుర్తించలేదని అవేదన వ్యక్తం చేశారు. పార్టీ గడ్డుకాల పరిస్థితులు ఎదుర్కున్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేసిందెవరో అధిష్టానానికి తెలిసినా చివరకు తనకు మాత్రం టికెట్ ఇవ్వకపోవడం పట్ల భాదను వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజలకు అడుగడుగునా వెన్నంటే ఉంటూ ఎప్పటికప్పుడు అధికార పార్టీని ప్రశ్నించిన వ్యక్తిగా ప్రజలు తనను గుర్తించారని అన్నారు. ఈసారి తనకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని, అఖండ మెజారిటీతో తనను గెలిపించాలని ఆశించిన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కరువైందని పేర్కొన్నారు. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకునే చేవెళ్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమైనట్లు ప్రకటించారు. చేవెళ్ల నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. సున్నపు వసంతం అంటే చేవెళ్ల నియోజకవర్గంలో తెలియని వారు లేరని చెప్పారు. ప్రజలు తనను విశ్వసిస్తారనే నమ్మకంతో వారి సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామ గ్రామాన తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నానని మళ్లీ గ్రామాల్లోకి వెళ్లి తనను గెలిపించమని కోరుతానని చెప్పారు. చేవెళ్ల నియోజక వర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఆరోగ్యం చాలా ముఖ్యం..

**రైల్వే సెంట్రల్ హాస్పిటల్ ఎండి సురేందర్ నాయక్..**

**హైదరాబాద్,విశాల భారతి:** యాంత్రిక జీవన శైలిలో మనిషి ఆరోగ్యం చాలా ముఖ్యమని రైల్వే సెంట్రల్ హాస్పిటల్ ఎండి సురేందర్ నాయక్ పేర్కొన్నారు. రైల్వే పెన్షనర్స్ ఎటువంటి ఆందోళన చెందకుండా సకాలంలో లైఫ్ సర్టిఫికెట్స్ పత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు బుధవారం చిలకలగూడ లోని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ ఎలక్ట్రికల్ ఎస్టి జనరల్ బ్రాంచ్ హైదరాబాద్ డివిజన్ నూతన కార్యాలయాన్ని జాతీయ అధ్యక్షులు సాగరం శ్రీధర్, యుగెంధర్, సుధాకర్ రావు, రామ్మోహన్ తో



కలిసి సురేందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్సీ సత్యనారాయణ, పూర్ణ రావు మాట్లాడుతూ రిటైర్డ్ పెన్షనర్స్ సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ఆర్ఎఫ్ ప్రతినిధులు స్వామి, ఎన్ ఆర్ సి రాజు, నర్సింగ్ రావు, రామ్మోహన్, సుధాకర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.